

వంద మాటలు చెప్పడం కంటే,
ఒక మంచి పని చేసి చూపడం మేలు.
- కందుకూరి వీరేశలింగం


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 | సంచిక : 42 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 15-05-2021 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## ఎం.పి. అరెస్టుకు ఇదా సమయం

### - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...



న్యూస్ ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా విశృంఖలంగా విజృంభిస్తున్న తరుణంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని అంతా కదిలించి ప్రజలను రక్షించవలసి ఉండగా - ఎంపీ రఘురామకృష్ణంరాజును అరెస్టు చేయడం ఏమాత్రం సమర్ధింపు చర్య కాదని జనసేన భావిస్తోంది. ప్రభుత్వాన్ని తరుచు తీవ్రంగా విమర్శిస్తున్నారనే కారణంతో ఎంపీని సమయం, సందర్భం లేకుండా అరెస్టు చేయడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఒక పక్క కరోనా సోకిన వారికి ఆస్పత్రుల్లో బెడ్లు దొరక్క, ఆక్సిజన్ అందక, రెమిడిసివర్ ఇంజక్షన్లు బ్లాక్ మార్కెట్లకు తరలిపోతుండగా అవసరమైన మందుల కోసం పది షాపులు తిరగవలసిన క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ యంత్రాంగం అంతా ప్రజల బాధల పై దృష్టి పెట్టాలి. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పోలీసు బలగాలను ఉపయోగించి అరెస్టు చేయడం అప్రజాస్వామికంగా జనసేన భావిస్తోంది. ఒక పక్క ఆంధ్రప్రదేశ్ నుంచి వైద్యం కోసం వెళుతున్న అంబులెన్స్ లను పక్క రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేసినా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోంది. చివరికి తెలంగాణ హైకోర్టు జోక్యం చేసుకుంటే కానీ అంబులెన్స్ లు కదిలే పరిస్థితి రాలేదు. రాష్ట్రంలో కోవిడ్ ను ఏదో అద్భుతాలు సృష్టించి ఆపమని జనసేన కోరడం లేదు. వైద్యపరంగా అక్కడున్న వనరులు, వైద్య సిబ్బంది, ఇతరత్ర అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతోంది. ప్రత్యర్ధి పార్టీ నేతలతోపాటు సొంత పార్టీ ఎంపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇలాంటి విపత్కర సమయంలో సొంత పార్టీ ఎంపీనీ అరెస్టు చేయడంపై చూపించిన శ్రద్ధ ఏ విధంగా హేతుబద్ధమో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాల్సి ఉంది. ఊరూరా కొల్లలుగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. ప్రజలు అల్లాడిపోతున్నారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని భయంభయంగా గడుపుతున్నారు. ప్రజల్లో మనో ధైర్యాన్ని నింపి, ఆక్సిజన్, మందులు, ఆస్పత్రుల్లో బెడ్లు అందేలా ప్రభుత్వం తన దృష్టిని కేంద్రీకరించాలని జనసేన విజ్ఞప్తి చేస్తోంది. కొంత కాలంపాటైనా రాజకీయ దమననీతిని కట్టిపెట్టాలని డిమాండ్ చేస్తోంది.

## కోనసీమలో ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు శెట్టిబత్తుల రాజబాబు గారు నిరసన దీక్ష




రాజోలు ( జనస్వరం ) : తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు నిరసన దీక్ష చేపట్టారు. కోవిడ్ వ్యాధికి గురై ఆక్సిజన్ అందక ఇబ్బంది పడుతున్న వారందరికి ఆక్సిజన్ అందించాలని డిమాండ్ చేస్తూ అమలాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శెట్టిబత్తుల రాజబాబు దీక్ష చేపట్టారు. కోనసీమ ప్రాంతం అంతా ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని గొల్లవిల్లి గ్రామంలో ఆక్సిజన్ బెడ్స్ తో తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, ఆక్సిజన్ అందక ఊపిరి వదులుతున్న అమాయక ప్రజలను రక్షించాలన్నారు. అమలాపురం డివిజన్ ఇప్పటికే వందలాది మంది మృతికి ఆక్సిజన్ కొరత కారణం అన్నారు. ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక అకాల మరణాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆక్సిజన్ అందక మరణించడం అంటే ప్రభుత్వ హత్యగానే భావించాలని, ఆక్సిజన్ అందక మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే 10లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలోను యుద్ధ ప్రాతిపదికన ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉప్పలగుప్తం మండలం గొల్లపల్లి గ్రామాన్ని ప్రత్యేకజోన్‌గా తీసుకుని, గ్రామంలో ఆక్సిజన్ బెడ్స్ తో తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటు చేయాలి. ప్రతి ఇంటికి మందులు, ఇమ్యూనిటీ పెంచడానికి పోషకపదార్థాలు, పళ్ళు, మల్టీ విటమిన్స్ తక్షణమే ప్రతి ఇంటికి అందించాలి. ఆక్సిజన్ ప్లాంట్ల నిర్మాణానికి, చమురు సంస్థల నుండి నిధులు తీసుకోవాలి. రెమిడి సేవర్ ఇంజక్షన్లు అమలాపురం సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంచాలని జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు కోరారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో కరోనా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసిన జనసేన నాయకులు



ప్రకాశం ( జనస్వరం ) : ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గం, పెద్దారవీడు మండలంలో కరోనాతో బాధపడుతున్న బాధితులకు ఉచితంగా మందులు జనసేన పార్టీ ఆధ్వర్యంలో అందిస్తున్నారు. జనసేన నాయకులు చిన్నా పాల్ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్రంలో మందుల కొరత ఉందని, దొరికినా మార్కెట్ లో అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. నిరుపేదలు ఇలాంటి పరిస్థితుల్లో మందులు కొనే పరిస్థితుల్లో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి కోసం జనసేన పార్టీ తరుపున శ్రీ పవన్ కళ్యాణ్ గారి జనసేవ కార్యక్రమం ద్వారా మందులు అందిస్తున్నామని అన్నారు. మండలంలో ఎవరికి మందులు కావాలన్నా అందిస్తామన్నారు. పెద్దారవీడు మండలానికి సంబంధించిన వారికి మాత్రమే అని అన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు 8247097577

## అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ళు తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చేసిన జనసేన నాయకుడు



కైకలూరు ( జనస్వరం ) : కృష్ణా జిల్లా, కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలంలోని కొల్లేటికోట గ్రామంలో ఆక్రమణలు, తొలగింపు పేరుతో పట్టాదారుల ఇళ్ళు ప్రైవేట్ వ్యక్తులు గ్రామ పెద్దలు తొలగించడం అమానుష చర్య. జనసేనపార్టీ నాయకులు CA బీ వీ రావు గారు ఘటనా స్థలానికి చేరుకుని జనసేన నాయకులు కొల్లి బాబీ గారి సమాచారంతో పర్యవేక్షించడం జరిగింది. గ్రామంలో కొల్లి రాంబాబు గారి స్వార్జిత ఇంటిని ధ్వంసం చేసే ప్రయత్నం బాత్రూంని ధ్వంసం చేసారు. ఇంటిని ధ్వంసం చేస్తాం అని బెదిరించారు. వారు ఆ ఇంటి మీద బ్యాంకు రుణం తీసుకున్నారు. లీగల్ గా క్లియర్ గా ఉన్నది. ఎటువంటి ప్రభుత్వ నోటీసులు లేకుండా ప్రభుత్వంతో సంబంధం లేకుండా గ్రామ పెద్దల పేరుతో విధ్వంసం సృష్టిస్తుంటే శాసన సభ్యులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాగం పట్టించుకోకపోవడాన్ని జనసేనపార్టీ తరపున ఖండిస్తున్నాం అని అన్నారు. 5 రోజుల గా జేసీబీతో ధ్వంసం చేస్తోంటే పోలీస్ వారు ఈ రోజు ఘటనా స్థలాన్ని చేరుకొన్నారు. తమ ఇళ్ళు కోల్పోయిన, కోల్పోతాం అనుకునే బాధితులు భయభ్రాంతులకు గురి అయిన బాధితులు ఆత్మ హత్యయత్నం చేయడం బాధాకరం. జనసేనపార్టీ నాయకులు కొల్లి బాబీ గారు కూడా ఆత్మహత్య యత్నం చేయడం విస్మయానికి గురి చేసినది. ఆయన త్వరగా కోలుకోవాలని అని కోరారు.

## నర్సులను గౌరవించిన జనసేన నాయకులు



న్యూస్ ( జనస్వరం ) : అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు జనసేన నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు. ఈ కరోనా సమయంలో సేవలు అమోఘం అని తెలుపుతూ పాదాభివందనం చేశారు. ఈ కరోనా విపత్కర సమయంలో నర్సులు, డాక్టర్లు అమోఘమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రత్యక్ష్యంగా కనిపించే దేవుళ్ళు అని అన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో సేవలు చేసిన వారిని గుర్తిస్తూ, వారికి ఏం సమస్యలు ఉన్నా పోరాడుతామన్నారు.

## కోవిడ్ పరిస్థితులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రాజంపేట జనసేన నాయకులు




జనస్వరం ( రాజంపేట ) : తిరుపతి రుయా హాస్పిటల్ లో 11 మంది ఆక్సిజన్ కొరత వల్ల మరణించడం జనసేన పార్టీ నాయకులను దిగ్భ్రాంతికి గురి చేసింది అని చనిపోయిన వారికి సంతాపం తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు బాల సాయి కృష్ణ మాట్లాడుతూ గత నెల 11వ తేదీ తిరుపతిలో కరోనా వచ్చి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరడానికి ప్రయత్నించినా డబ్బు ఇచ్చి వైద్యం తీసుకుందాం అన్న ఎక్కడా బెడ్ ఆక్సిజన్ దొరక ఇంటిదగ్గర చాలా ఇబ్బందులు పడ్డామని ఇప్పటికీ అదే పరిస్థితి నెలకొని ఉంది అని దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అని ఆవేదన వ్యక్తం చేశారు. రుయా హాస్పిటల్ లో మరణించిన వారికి 10 లక్షలు ప్రకటించిన మన ముఖ్యమంత్రి బతికుండి ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారు అని ఇప్పటికీ ప్రజలు ఆక్సిజన్ కొరత వల్ల, ఇబ్బందులు పడుతున్నారు. మందులు మరియు ఆక్సిజన్ బ్లాక్ మార్కెట్ లో వ్యాపారం జరుగుతోంది అని ఆక్సిజన్ కొరత పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాలి అని చెప్పారు. బతికున్నోడికి ఆక్సిజన్ లేదు, చనిపోయిన వారికి స్మశానంలో దహనం కూడా లేదు అయినా అధికారులలో చలనం లేదని ప్రజలు అనుకుంటున్నారు అని తెలిపారు. రాయలసీమకు ఆరోగ్యం విషయం లో ప్రతి ఒక్కరూ వెళ్ళే తిరుపతి లోనే కాకుండా రాష్ట్రమంతా ఇదే పరిస్థితి. ప్రభుత్వం మరియు నాయకులు ఈ విపత్కర పరిస్థితులలో బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్రం లో మెడికల్ ఎమర్జెన్సీ నడుస్తోంది అని దానికి తగిన రీతిలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే కాకుండా ప్రజలు కూడా ప్రభుత్వాలను మాత్రమే నిందించటం మాని సామాజిక దూరం పాటిస్తూ, మాస్క్ లను సరిగా ధరించాలని అనేక చోట్ల ఇంకా ప్రజలు కనీసం మాస్క్ లు సరిగా ధరించటం లేదని చెప్పారు. ప్రజల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణం అని అందరూ బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. కరోనా వచ్చిన వారు ధైర్యంగా ఇమ్యూనిటీ తో ఎదుర్కోవాలని ధైర్యాన్ని కోల్పోవద్దు అని తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట మండల జనసేన ఇంఛార్జి కత్తి సుబ్బరాయుడు గారు మాట్లాడుతూ కోవిడ్ ఆసుపత్రి నీ రాజంపేట లో సత్వరమే ఏర్పాటు చెయ్యాలని ఎలక్షన్ లలో ఇంటి ఇంటికి తిరిగి వేల కోట్లు ఖర్చు పెట్టే నాయకులు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బాధ్యత గా వ్యవహరించాలి అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాల సాయి కృష్ణ, కత్తి సుబ్బరాయుడు, కే. వెంకటయ్య, బండ్ల రాజేష్, పోలిశెట్టి శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చినా, సిలెండర్లపై అధికారుల నిర్లక్ష్యం : రాజోలు జనసేన నాయకులు



రాజోలు ( జనస్వరం ) : రాజోలు నియోజక వర్గంలో ప్రజలు కరోనా వైరస్ బారినపడి రోజురోజుకు ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రజలు చనిపోతుంటే చూడలేక వారికి సేవ చేయాలని మానవతా దృక్పథంతో ఆక్సిజన్ స్వచ్ఛందంగా అందజేయడానికి కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి. ఆ సంస్థలకు సంబంధించిన ఆక్సిజన్ సిలిండర్ ఫిలింగ్ అవ్వకుండా ఏజెన్సీ వారిని అడ్డగిస్తున్నారు. ఎందుకు అపుతున్నారు అని అడిగితే మాకు పై నుంచి ఆదేశాలు వచ్చాయి కలెక్టర్ గారి లెటర్ లేకుండా ఎటువంటి ఆక్సిజన్ సిలిండర్ ను ఫీలింగ్ చేసి ఇవ్వడం కుదరదు అని చెబుతున్నారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇది చూసి జనసేన పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ ఆఫీస్ కి కలవడానికి వెళ్తే సబ్ కలెక్టర్ గారు కలవలేదు. అక్కడ ఉన్నటువంటి అధికారులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సమస్యపై తక్షణం స్పందించి సరైన నిర్ణయం తీసుకోకపోతే జనసేన పార్టీ ఉద్యమిస్తుంది లేని పక్షంలో జనసేన పార్టీ ఎంత దూరం అయినా సరే వెళ్లడానికి ప్రజల పక్షాన నిలబడడానికి సిద్ధంగా ఉందని చెప్పి తెలియజేస్తున్నాము అని అన్నారు.

## పెడనలో జనసేన పార్టీ తరుపున పాత్రికేయులకు కోవిడ్ రక్షణ సామాగ్రి అందజేత



పెడన ( జనస్వరం ) : కరోనా కోరలు చాచి పంజా విసురుతుండడంతో ఎంతో మంది మహమ్మారి దెబ్బకు విగతజీవులవుతున్నారు. కోవిడ్ దెబ్బకు బలవుతున్న వారిలో పాత్రికేయుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. ముఖ్యంగా విధి నిర్వహణలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తిరుగుతున్న జర్నలిస్టులను కరోనా పొట్టన పెట్టుకుంటోంది. ఈ నేపధ్యంలో తమవంతు బాధ్యతగా పాత్రికేయ మిత్రులకు అండగా నిలిచేందుకు పెడన నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీ యడ్లపల్లి రాంసుధీర్ ముందుకు వచ్చారు. పెడన నియోజకవర్గం పరిధిలో పని చేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రక్షణ నిమిత్తం హ్యాండ్ శానిటైజర్లు, మాస్కులు తదితరాలు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ సుధీర్ మాట్లాడుతూ పాత్రికేయులను డాక్టర్లు, పోలీసులు మాదిరి ఫ్రంట్ లైన్ కోవిడ్ వారియర్స్ గా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోవిడ్ నేపధ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రాంత పాత్రికేయులకు వెంటనే రూ. 10 వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు. అలాగే కోవిడ్ సోకి మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం అందించాలన్నారు. పలు ప్రాంతాల్లో పోలీసు సిబ్బందికి సైతం మాస్కులు, శానిటైజర్లు అందచేశారు.

## అధికారుల బదిలీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ దురంహంకారానికి నిదర్శనం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి




నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జాయింట్ కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సీఐ వేమారెడ్డి ల బదిలీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ దురంహంకారానికి నిదర్శనం జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి గారు ధ్వజమెత్తారు. ఇసుక దోపిడీని అడ్డుకోవడం వారు చేసిన పాపమా అని అన్నారు. రాష్ట్రంలో రెడ్డి సామాజికవర్గం ఎక్కువగా ఉన్న జిల్లా నెల్లూరు జిల్లా అని అన్నారు. అది గుర్తించే అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరగాలని భావించిన పవన్ కళ్యాణ్ గారు ఇక్కడ రెడ్లకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు. కానీ, ఇప్పుడు నిజాయితీగా ఏ రెడ్డి అధికారి ఈ జిల్లాలో పని చేస్తున్నా వారిపై తీవ్రంగా వేధింపులు జరుగుతున్నాయి అని అన్నారు. మంత్రి అనిల్ కు జిల్లా మొత్తాన్ని ఇష్టప్రకారం దోచుకోమని, ఆ దోపిడీలకు అడ్డొచ్చిన అధికారులను బదిలీ చేయమని సీఎం జగన్ మోహన్ రెడ్డి గారు ఆదేశాలు ఇచ్చారా అని ఫైర్ అయ్యారు. ఈ అంశం పై ప్రభుత్వం వెంటనే విచారణ జరపాని కోరారు.

## జనసేన నాయకుల సహాయంతో గ్రామంలో ప్రతి ఇంటికి మాస్కులు పంచిన చిన్నారులు



తుని ( జనస్వరం ) : కోటనందూరు గ్రామంలో జనసేన నాయకుల సహాయంతో గ్రామంలోని ప్రతి ఇంటికి మాస్కులు పంపిణీ చేశారు. జనసేన నాయకులు దుర్గ భవాని శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా వైరస్ చాలా విజృంభిస్తోందని అన్నారు. గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు ప్రతి ఒక్కరికీ మూడు మాస్కులు ఇస్తానని హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయారని అన్నారు. మా గ్రామంలో కరోనా వైరస్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే గ్రామం మొత్తం శానిటైజేషన్ చేస్తున్నామన్నారు.

## నర్సీపట్నం మున్సిపాలిటిలో శానిటైజేషన్ చేయించిన జనసేన కౌన్సిలర్ శ్రీమతి అద్దేపల్లి సౌజన్య



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీ జనసేన కౌన్సిలర్ శ్రీమతి అద్దేపల్లి సౌజన్య గారు, జనసేన టౌన్ ప్రెసిడెంట్ అద్దేపల్లి గణేష్ గారు 9వ వార్డ్ లో ఈ కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. భయాందోళనకి గురి కాకుకూడదని వార్డ్ లో ప్రతి ఇంటికి శానిటేషన్ చేయించడం జరుగింది. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి రాకూడదు అని, మాస్కు లు శానిటైజర్ వాడాలని, సామాజిక దూరం పాటించాలని కోరారు.

## గ్రామ సమస్యలను తీర్చాలని అధికారులకు వినతినిచ్చిన సోమశిల గ్రామ జనసైనికులు



నెల్లూరు ( జనస్వరం ) : సోమశిల గ్రామంలోని కలువాయి రోడ్డు ప్రాంతంలో రోడ్డు అంతా పూర్తిగా చెత్త చెదారంతో నిండి డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం వలన మురికి నీరుతో కాలువలు నిండిపోయాయి. దీని వలన చిన్న పిల్లలు మురికి నేరులోనే ఆటలాడుతూ జ్వర పీడిత వ్యాధులు గురవ్వుతున్నారు అని గ్రామ జనసైనికులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే శుభ్రం చేయించాలని సోమశిల జనసేన నాయకులు లక్ష్మి కుమార్ గౌడ్ మరియు ఇతర జనసైనికులు సోమశిల పంచాయితీ సెక్రటరీ గారికి వినతిపత్రం అందించారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### గొల్లవిల్లి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం నియోజకవర్గంలోని గొల్లవిల్లి గ్రామంలో 40శాతం మంది ప్రజలు కరోనా బారినపడ్డారు అనే విషయం తెలిసి ఆందోళనకు లోనయ్యాను. 5వేల మంది ప్రజలున్న చిన్న గ్రామం ఇప్పుడు కరోనాతో విలవిలలాడుతున్న పరిస్థితులను మా పార్టీ నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఇప్పటికే 20మంది కరోనా మూలంగా కన్నుమూశారనే విషయం బాధ కలిగించింది. ప్రభుత్వ యంత్రాంగం గొల్లవిల్లి గ్రామం విషయంలో ప్రత్యేక దృష్టిపెట్టాలి. రెడ్ జోన్ ప్రకటించి, బ్లీచింగ్ జల్లిస్తే అక్కడి ప్రజల్లో భయాందోళనలు తగ్గవు. తక్షణమే ప్రత్యేక వైద్య బృందాలను అక్కడకు పంపించాలి. ఆ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఇంటింటి ఆరోగ్య సర్వే, పరీక్షలు చేసి మందులు సరఫరా చేయాలి. సమీప ఆసుపత్రులలో మౌలిక వైద్య సదుపాయాలు మెరుగు చేస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుంది.



కోనసీమ ప్రాంతంలో అనేక చమురు సంస్థలు తమ వాణిజ్య కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నాయి. ఆ సంస్థలు సామాజిక బాధ్యతతో గొల్లవిల్లితోపాటు కోనసీమ గ్రామాల్లో వైద్య సేవలు మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. కరోనా మొదటి వేవ్ సమయంలో కోనసీమలోని చమురు సంస్థలు సుమారు రూ.200 కోట్లతో వైద్య వసతులు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి. ఏ మేరకు వాటిని అమలు చేశాయో ఉన్నతాధికారులు తక్షణమే సమీక్షించి.. ఆ హామీ కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలి.

గొల్లవిల్లి మాదిరే పలు గ్రామాలు కరోనాతో సతమతం అవుతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందించే విషయంలో ప్రత్యేక ప్రణాళిక అనుసరించాలి. పల్లెలకు అంబులెన్సులు కూడా చేరడం లేదు. ప్రైవేట్ అంబులెన్సులకు భారీ మొత్తాలు చెల్లించలేక పేదలు ఇక్కట్ల పాలవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేకంగా కొన్ని అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలి. గొల్లవిల్లితోపాటు పరిసర ప్రాంతాలలో కోవిడ్ బాధితులకు సాయం చేయడంలోను, ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలోనూ జనసేన నాయకులు, జన సైనికులు శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో వీరంతా డబుల్ మాస్కులు ధరించి, తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

### నర్సుల సేవలను గుర్తించాలి.. రెండు నెలల వేతనం అదనంగా ఇవ్వాలి

కరోనాతో ప్రజలు భయాందోళనల్లో ఉన్న ఈ కష్ట సమయంలో రోగులకు నర్సులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరం గుర్తించి, గౌరవించాలి. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సులందరికీ శుభాకాంక్షలు. తమ దగ్గర ఉన్న రోగులకు వారు కరుణతో సపర్యలు అందిస్తున్నారు. 'సిస్టర్' అని పిలవగానే తమ కుటుంబ సభ్యులుగా భావించి స్వస్థత కలిగే వరకూ సేవ చేస్తారు. కరోనా సమయంలో తమకు, తమ కుటుంబ సభ్యులకు రిస్క్ ఉంటుందని తెలిసి కూడా కర్తవ్య నిర్వహణలో ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు. పలువురు నర్సులు, వారి కుటుంబ సభ్యులు కరోనా బారినపడ్డారు. కోవిడ్, ఐసియూ వార్డుల్లో వారు ఎంతో సాహసంతో విధులు నిర్వర్తిస్తున్నారు. గంటల తరబడి పి.పి.ఈ. కిట్లు ధరించి వైద్యులకు తోడుగా పని చేస్తున్నారు. ఇంత కీలకంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నర్సుల సేవలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించాలి. వారందరికీ ప్రోత్సాహకరంగా ఉండేలా రెండు నెలల వేతనాన్ని అదనంగా ఇవ్వాలని జనసేన పార్టీ విజ్ఞప్తి చేస్తుంది. ఇది అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వారికిచ్చే ఓ కానుకగా భావించాలి అని నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు.

### ముగ్గు రాయి గనుల్లో పేలుడుతో 10మంది మృతి విషాదకరం

కడప జిల్లా కలసపాడు మండలం మామిళ్ళపల్లి దగ్గర ముగ్గు రాయి గనుల్లో జిలిటెన్ స్టిక్స్ పేలి 10 మంది మృత్యువాత పడ్డారనే వార్త హృదయాన్ని కలచివేసింది. ఈ విషాదకర ఘటనలో చనిపోయినవారిని గుర్తించలేని పరిస్థితి ఉందంటే ప్రమాద తీవ్రత ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ప్రభుత్వం తక్షణమే మృతుల కుటుంబాలకు న్యాయ బద్ధమైన పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. మామిళ్ళపల్లి దుర్ఘటన చోటు చేసుకున్న గని యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి. గనుల్లో చోటుచేసుకొనే ప్రమాదాలతో పొట్ట కూటి కోసం పని చేసే పేదలు మృత్యువాత పడుతున్నారు. వారి రక్షణపై గనుల శాఖ, కార్మిక శాఖ, అగ్నిమాపక శాఖ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.

2018లో కర్నూలు జిల్లా హత్తిబెళగల్ దగ్గర గనిలో జరిగిన పేలుడు వల్ల 12మంది కార్మికులు చనిపోయారు. ఇలాంటి విషాదాలు జరుగుతున్నా గనులు యజమానులు కార్మికుల రక్షణను పట్టించుకోవడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా గనుల దగ్గర రక్షణ చర్యల గురించి, పేలుడు పదార్థాల వినియోగం, వాటిని సురక్షితంగా భద్రపరుస్తున్నారా లేదా విషయాలపై ప్రభుత్వం తక్షణమే విచారణ చేయించాలి అని పవన్ కళ్యాణ్ గారు కోరారు.



### కరోనా నుంచి కోలుకున్న శ్రీ పవన్ కల్యాణ్ గారు...

జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు కోలుకున్నారు. కరోనా బారినపడిన శ్రీ పవన్ కల్యాణ్ గారికి వైద్య సేవలు అందించిన డాక్టర్లు మూడు రోజుల కిందట ఆర్.టి.పి.సి.ఆర్. పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల్లో నెగెటివ్ వచ్చింది. కరోనా అనంతరం వచ్చే నిస్త్రాణం వంటివి మాత్రం ఉన్నాయని... ఆరోగ్యపరంగా శ్రీ పవన్ కల్యాణ్ గారికి ఇబ్బందులు లేవని ఆయన ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్న వైద్యులు తెలియచేశారు. తన ఆరోగ్యక్షేమాల కోసం ఆకాంక్షించినవారికి, పూజలు, ప్రార్థనలు చేసిన జనసైనికులు, నాయకులు, అభిమానులకు శ్రీ పవన్ కల్యాణ్ గారు కృతజ్ఞతలు తెలియచేశారు.

### జనసైనిక్ పంచ్

సింహపురి ( జనసైనికుడు )

- » పదో తరగతి పరీక్షలు రాసే పిల్లోడు కాపీ కొడతాడని ఇన్విజీలేటరుని స్క్వాడ్ ని ఫ్లయింగ్ స్క్వాడుని పెడతారు, కానీ కోవిడ్ పేరుతో లక్షలు దోచుకుంటున్న హాస్పిటల్ ని తనిఖీ చేయడానికి ఏ స్కాడ్ ఉండదు ఎందుకంటే అందరూ దొంగలే...
- » ఒక్క రోజులో రూ.125 కోట్ల మందు తాగారంటే. ఎక్కడుంది పేదరికం, ఎందుకు ఉచిత పథకాలు దీని బదులు విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వండి.

### అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ళు తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చేసిన జనసేన నాయకుడు



కృష్ణా ( జనస్వరం ) : కృష్ణా జిల్లా, కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలంలోని కొల్లేటికోట గ్రామంలో ఆక్రమణలు, తొలగింపు పేరుతో పట్టాదారుల ఇళ్ళు ప్రైవేట్ వ్యక్తులు గ్రామ పెద్దలు తొలగించడం అమానుష చర్య. జనసేనపార్టీ నాయకులు CA బీ వీ రావు గారు ఘటనా స్థలానికి చేరుకుని జనసేన నాయకులు కొల్లి బాబీ గారి సమాచారంతో పర్యవేక్షించడం జరిగింది. గ్రామంలో కొల్లి రాంబాబు గారి స్వార్జిత ఇంటిని ధ్వంసం చేసే ప్రయత్నం బాత్రూంని ధ్వంసం చేసారు. ఇంటిని ద్వంసం చేస్తాం అని బెదిరించారు. వారు ఆ ఇంటి మీద బ్యాంకు రుణం తీసుకున్నారు. లీగల్ గా క్లియర్ గా ఉన్నది. ఎటువంటి ప్రభుత్వ నోటీసులు లేకుండా ప్రభుత్వంతో సంబంధం లేకుండా గ్రామ పెద్దల పేరుతో విధ్వంసం సృష్టిస్తుంటే శాసన సభ్యులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాగం పట్టించుకోకపోవడాన్ని జనసేనపార్టీ తరపున ఖండిస్తున్నాం అని అన్నారు. 5 రోజులుగా జేసీబీతో ధ్వంసం చేస్తోంటే పోలీస్ వారు ఈ రోజు ఘటనా స్థలాన్ని చేరుకొన్నారు. తమ ఇళ్ళు కోల్పోయిన, కోల్పోతాం అనుకునే బాధితులు భయభ్రాంతులకు గురి అయిన బాధితులు ఆత్మ హత్యయత్నం చేయడం బాధాకరం. జనసేనపార్టీ నాయకులు కొల్లి బాబీ గారు కూడా ఆత్మహత్య యత్నం చేయడం విస్మయానికి గురి చేసినది. ఆయన త్వరగా కోలుకోవాలని అని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇళ్ల తొలిగింపులు నిలుపుదల చేయించి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి అని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేసున్నాం అని బీ వీ రావు గారు తెలియచేసారు.

### భౌతిక దూరాన్ని పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న జనసేన నాయకులు



కర్నూలు ( జనస్వరం ) : ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక వీవర్స్ కాలనీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్లో, భౌతిక దూరాన్ని పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్డి మాండ్ చేశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాహుల్ సాగర్ మాట్లాడుతూ రోజు రోజుకు కరోనా మహమ్మారి పెరుగుతున్న ప్రజలు ఏమాత్రం బాధ్యత లేకుండా భౌతిక దూరాన్ని పాటించకుండా తిరగడం భయాందోళనలకు గురి చేస్తుందని అన్నారు.

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో కరోనా రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసిన జనసేన నాయకులు



ప్రకాశం ( జనస్వరం ) : పెద్దారవీడు మండలంలో కరోనాతో బాధపడుతున్న బాధితులకు ఉచితంగా మందులు జనసేన పార్టీ ఆధ్వర్యంలో అందిస్తున్నారు. జనసేన నాయకులు చిన్నా పాల్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో మందుల కొరత ఉందని, దొరికినా మార్కెట్ లో అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. నిరుపేదలు ఇలాంటి పరిస్థితుల్లో మందులు కొనే పరిస్థితుల్లో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి కోసం జనసేన పార్టీ తరుపున శ్రీ పవన్ కళ్యాణ్ గారి జనసేవ కార్యక్రమం ద్వారా మందులు అందిస్తున్నామని అన్నారు.

## రాజంపేటలో కోవిడ్ కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు రామశ్రీనివాసులు డిమాండ్




రాజంపేట (జనస్వరం) : రాజంపేట పట్టణంలో కోవిడ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం ప్రజలకు అత్యంత అవసరం నెలకొందని జనసేన నాయకులు రామశ్రీనివాసులు అన్నారు. కోవిడ్ బారిన పడిన రోగులకు వైద్య ఆరోగ్య కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని జనసేనపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రోగికి మనో ధైర్యం కలిగించాల్సిన వైద్యులు ఏ వైద్యం కోసం హాస్పిటల్ కు పోయిన మొదట కోవిడ్ పరీక్ష చేయించుకుని రమ్మని చెప్పుతుండంతో చేసేది ఏమిలేక వెనుదిరిగి పోతున్నారు. అసలు కరోనాతో ఎవ్వరు భయపడడం లేదు వైద్యులే ప్రజలను, రోగులను భయపెడుతున్నారు. గతంలో జ్వరం, దగ్గు, జలుబు మొదలైనవి వచ్చేవి. కానీ, ఇప్పుడు ఇలాంటివి ఏమి వచ్చిన వైద్యులు సాధారణమైన ఇవాళ రాష్ట్రంలో కరోనాతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య కేంద్రాల చుట్టూ తిరుగుతూ కొట్టుమిట్టాడుతున్న పరిస్థితిలో రాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ జిల్లా రాష్ట్ర వైసీపీ నేతలు బాధ్యతలు మరిచి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం అలానే ప్రజా ప్రతినిధులము అనే బాధ్యత కూడా పక్కన పెట్టి ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఈ సమయంలో కూడా వైసీపీ నేతలు వారి యొక్క వ్యక్తిగత సరసాలకు ముఖ్య ప్రాధాన్యం ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా పాలకులు తేరుకొని రాజంపేటలో కోవిడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యం అందించకుండా భయందోళనకు గురిచేస్తున్నారు. ప్రజలు సాధారణ వ్యాధులు వస్తే ఏమి చేయాలో తెలియక ఒత్తిడికి గురై ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా వైద్యులు ప్రజలకు ఎలాంటి జబ్బులు వచ్చిన వైద్యం అందించేలా చూస్తే ప్రజలకు ఒక భరోసా కలిపిస్తే వ్యాధిగ్రస్థులకు ఒక మానో ధైర్యం వస్తుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో వైద్యుల తీరుతో ప్రజలు, వ్యాధిగ్రస్థులు దేవుడి మీద భారం వేసి బ్రతుకుతున్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు అందించిన జనసేన సర్పంచ్ తిమోతి గల్లా గారు



కృష్ణా (జనస్వరం) : ప్రజా క్షేత్రం లో మాటకు కట్టుబడి, నీతి నిబద్ధతతో ప్రజాసేవ సేవ చేయడమే మా జనసైనికులు నేర్చుకున్న రాజకీయం. ఈ తరహా రాజకీయం కార్యకర్తలకు అలవాటు చెయ్యడం లో పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడో గెలిచారని, ప్రజలకు అండదండగా జనసైనికులు ఎప్పుడూ ఉంటారని కృష్ణా జిల్లా పెదాయాదర గ్రామ జనసేన సర్పంచ్ శ్రీ తిమోతి గల్లా గారి నాయకత్వం లో మరో సారి రుజువుచేసారు. జనసైనికులు పంచాయతీలో కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తూ 5 గురిని పొట్టన పెట్టుకున్న దరిమిలా ఇంకా వాక్సిన్ అందక అల్లాడుతూ, బయటకు రావడానికి భయపడుతూ జీవిస్తున్నారు. ప్రజలకు మేమున్నామంటూ 6 రకాల కూరగాయలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగరం మండలంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా అనంతసాగరంమండలజనసేనపార్టీఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ గారి ఆశయా సాధనకై అనుక్షణం తనదయిన రీతిలో నిరంతరం జనసేన పార్టీకి బలోపేతానికి కృషి చేద్దామని అనంతసాగరం మండల ఇంచార్జ్ మస్తాన్ గారు అన్నారు. అనంతసాగరం మండలం పాత దేవరాయపల్లి గ్రామంలో అనంతసాగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ గారు ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులు రంజాన్ సందర్భంగా అనంతసాగరం మండలం జనసేన పార్టీ తరపున పంచడం జరిగింది. భవిష్యత్తులో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉంటానని, ఏదైనా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్ ఖాజా మస్తాన్, ఇంతియాజ్ సైపుల్లా పాల్గొనడం జరిగింది.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన "హెల్పింగ్ హాండ్స్ – ఖాజీపేట" టీమ్



తెనాలి (జనస్వరం) : గుంటూరు జిల్లా తెనాలి మండలం పరిధిలోని ఖాజీపేట గ్రామములో పవన్ కళ్యాణ్ గారి ఆశయాల స్ఫూర్తితో, జనసైనుకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన "హెల్పింగ్ హాండ్స్ – ఖాజీపేట" టీమ్ వారు ముప్పై నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడా సరుకులు, బియ్యం, కొన్ని కూరగాయలను అందించినారు. గ్రామంలోని యువతతో ఏర్పడిన ఈ టీమ్, మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగటానికి కార్యచరణ సిద్ధం చేస్తూ, మరికొంత మందికి సేవామార్గంలో భాగం అయ్యేలా స్ఫూర్తిని కలిగిస్తున్నారు. జనసేన నాయకులు, టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఈ కరోనా విపత్కర పరిస్థితుల్లో మన జనసైనికులు వీరమహిళలు కలిసికట్టుగా ఉంటూ దగ్గరలో కోవిడ్ బారిన పడిన కుటుంబాలని ఆదుకోవాలని మా వంతు సహాయ సహకారాలు మీకు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## అనంతపురం సర్వజన ఆస్పత్రిలోనికి మీడియాను బేషరతుగా అనుమతించాలి : దుద్దకుంట వెంకటేశ్వర రెడ్డి




అనంతపురం ( జనస్వరం ) : దేశంలో మరియు రాష్ట్రంలో గాని మరియు ఇతర ప్రాంతాల్లో కరోనా మహమ్మారి విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న సందర్భంలో ప్రజలకు ఫోర్త్ఎస్టేట్ అయిన మీడియా ప్రజలు పడుతున్న ఇబ్బందులను మరియు ప్రజలను చైతన్యవంతం చేయడంలోనూ, వ్యాధి నివారణకు, ప్రాణాలకు తెగించి విలేకరులు వార్తలు సేకరిస్తూ నిరంతరం covid 19 నివారణకు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కృషి చేస్తున్నారు. వారిని మనమందరం కూడా అభినందించాలని జనసేన నాయకులు దుద్దకుంట వెంకటేశ్వర రెడ్డి గారు అన్నారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు విలేకరులు వార్తల సేకరణకు వెళ్ళిన సందర్భంలో అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది వారిని అడ్డగిస్తున్నారు. గౌరవ సుప్రీంకోర్టు వార్తా సేకరణ ఎక్కడైనా చేయొచ్చు అని ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ తమ తీర్పును వెలువరించిన సంగతిని రాష్ట్ర ప్రభుత్వం గానీ జిల్లా అధికారులు గానీ గుర్తుంచుకోవాలి. జిల్లా అధికారులు ఇప్పటికైనా తేరుకొని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900
janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl